


www.manavaarthamirror.com

మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం

09 ఆగస్టు 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## 'అద్దెకు బాయ్‌ఫ్రెండ్' మోసం.. యువతులకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరిక

సోషల్ మీడియాలో 'అద్దెకు బాయ్‌ఫ్రెండ్' ప్రకటనలపై సజ్జనార్ హెచ్చరిక

యువతులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న కొత్త సైబర్ మోసం

ఆకర్షణీయమైన ప్యాకేజీలు చూపి అడ్వాన్స్ డబ్బులు వసూలు

డబ్బులు తీసుకున్న తర్వాత అకౌంట్లను బ్లాక్ చేస్తున్న కేటుగాళ్లు

మోదీతో సుఖ్‌బీర్ బాదల్ భేటీ..

## పొత్తు పునరుద్ధరణ దిశగా బీజేపీ-శిరోమణి అకాలీదళ్ కసరత్తు?

డీలిమిటేషన్ కు మద్దతు ప్రకటించిన సుఖ్‌బీర్ సింగ్ బాదల్

గతంలో సాగు చట్టాల వివాదంతో ఎన్డీయే నుంచి బయటకు వచ్చిన శిరోమణి అకాలీదళ్

ప్రస్తుతం పంజాబ్‌లో మారుతున్న రాజకీయ పరిణామాలు





# కేబినెట్ ప్రక్షాళనకు లైన్ క్లియర్!

### 2 ఖాళీల భర్తీతో సరిపెట్టే యోచనలో కాంగ్రెస్ అధిష్టానం.. 14 తర్వాత కీలక ప్రకటన?

### సామాజిక సమతుల్యతపై ఫోకస్.. ఆశావహులను బుజ్జగించే వ్యూహం

హైదరాబాద్, ఆగస్టు 8:లి తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తయినా.. కేబినెట్ ఇప్పటికీ పూర్తిస్థాయిలో కొలువుదీరలేదు. రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీలను ఎప్పుడు భర్తీ చేస్తారన్న దానిపై కొంతకాలంగా రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. తాజాగా కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ అధిష్టానం ఒక స్పష్టమైన నిర్ణయానికి వచ్చినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. భారీ స్థాయిలో కేబినెట్ ప్రక్షాళన చేపట్టి పలువురు మంత్రుల శాఖలు మార్చడం, కొందరిని తప్పించడం వంటి ప్రయోగాలకు ప్రస్తుతం దూరంగా ఉండాలని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం. దాని బదులు లిప్రస్తుతం ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవులను మాత్రమే భర్తీ చేసి, రాజకీయ అసంతృప్తికి తావులేకుండా చూడాలనే మధ్యేమార్గాన్ని ఎంచుకున్నట్లులి తెలుస్తోంది. ఈ నెల 14వ తేదీ తర్వాత వారం, పది రోజుల్లోగా చిన్నపాటి కేబినెట్ విస్తరణపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందనే ప్రచారం జోరందుకుంది.

**మంత్రులతో మీనాక్షి నటరాజన్ వరుస భేటీలు**

జూలైలో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ నేరుగా రంగంలోకి దిగడం ఈ పరిణామాలకు మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఆమె రాష్ట్రంలోని పలువురు మంత్రులతో వ్యక్తిగతంగా సమావేశమై శాఖల పనితీరు, ప్రభుత్వంపై వస్తున్న విమర్శలు, మంత్రుల మధ్య సమన్వయం, వివిధ శాఖలకు సంబంధించిన ఆరోపణలు తదితర అంశాలపై వివరాలు సేకరించినట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఈ సమావేశాల ఆధారంగా రూపొందిన నివేదికను అధిష్టానం పరిశీలించిన అనంతరం.. ప్రస్తుత దశలో సమూలంగా కేబినెట్‌ను మార్చడం వల్ల రాజకీయంగా కొత్త సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అంచనా వేసినట్లు

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణ జల హక్కులకు భంగం కలిగితే జల ఉద్యమమే

### జీఆర్ఎంబీ ఎజెండాపై ద ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి: కేటీఆర్

### రేవంత్ సర్కార్ చంద్రబాబు చెప్పుచేతల్లో నడుస్తోంది.. నీళ్ల దోపిడీకి అంగీకరించం

హైదరాబాద్, ఆగస్టు 8: తెలంగాణ నదీ జలాల హక్కులకు ఎలాంటి భంగం కలిగినా మరోసారి ఉద్యమం తప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ నీటి హక్కులకంటే తమ పార్టీకి మరే అంశం ముఖ్యమైనది కాదని స్పష్టం చేశారు. నంది నగర్‌లోని తన నివాసంలో శు క్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. వచ్చే వారం జరగనున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) సమావేశం ఎజెండాపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే అంశాలతో కూడిన ఎజెండాను ప్రభుత్వం ఎందుకు అంగీకరించిందో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించాలని కేటీఆర్ అన్నారు. సమావేశానికి హాజరవుతారా? హాజరైతే తెలంగాణ తరఫున ఏం వాదిస్తారో స్పష్టం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే ఎజెండా ఉంటే ప్రభుత్వం సమావేశాన్ని బహిష్కరించాలని డిమాండ్ చేశారు.

**నదీ జలాలపై రాజీ పడే ప్రసక్తే లేదు**

కేంద్ర ప్రభుత్వం లేదా ఇతర రాష్ట్రాల వల్ల తెలంగాణకు నదీ జలాల్లో అన్యాయం జరిగితే తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఎలా నీటి హక్కుల కోసం పోరాడామో.. అవసరమైతే అంతకంటే పెద్ద ఉద్యమం చేపడతామని అన్నారు. తెలంగాణకు నీటి హక్కుల విషయంలో నష్టం కలిగించే ప్రతిపాదనలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇస్తుంటే వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అంగీకరిస్తుందా లేదా అన్నది ఇప్పటివరకు స్పష్టం చేయలేదని విమర్శించారు. తెలంగాణకు చెందిన ఒక్క ఇంజనీర్ కూడా లేనట్లుగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అధికారులను, సలహాదారులను ఆధారంగా చేసుకోవడం సరికాదన్నారు. ఆదిత్యనాథ్ దాస్‌ను తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా నియమించడాన్ని కేటీఆర్ తప్పుబట్టారు. ఆయనను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చంద్రబాబు చెప్పుచేతల్లో నడుస్తోందని ఆరోపించారు.



**పాలమూరు ప్రాజెక్టులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు**

పక్క రాష్ట్రం నదుల నుంచి నీటిని ఎత్తిపోస్తున్నా తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షం ఒత్తిడి తెస్తేనే ప్రభుత్వం స్పందిస్తోందన్నారు. పాలమూరు ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అక్కడి సాగునీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వర్షాలు కురుస్తున్న సమయంలో అందుబాటులో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. యాగాలు, పూజలు చేయడంలో తప్పు లేదని.. అయితే ముఖ్యమంత్రి తన పరిపాలనా బాధ్యతలను కూడా సమర్థంగా నిర్వర్తించాలని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రైతాంగ సమస్యలు, సాగునీరు, విద్యుత్ వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు.

**24 గంటల విద్యుత్‌పై శ్వేతపత్రం ఇవ్వాలి**

రాష్ట్రంలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందుతోందన్న ప్రభుత్వ వాదనపై కూడా కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. ఏ సబ్‌స్టేషన్‌కైనా వెళ్లి

(మిగతా 2వ పేజీలో)



# ఇంటింటా జాతీయ జెండా

### దేశ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యానికి సీఎం చంద్రబాబు పిలుపు

ఏపీలో 'పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్' కార్యక్రమానికి శ్రీకారం

ఆగస్టు 13 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలని పిలుపు

2047 నాటికి స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాధనే లక్ష్యం

ప్రజలు లబ్ధిదారులుగా కాకుండా దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్న సీఎం

దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్‌లో 'పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్' అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. 2047 నాటికి వికసిత్ భారత్, స్వర్ణాం ధ్రప్రదేశ్ లక్ష్యాలను సాధించేందుకు ప్రతి పౌరుడూ తన వంతు పాత్ర పోషించేలా ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలని ఆయన దిశానిర్దేశం చేశారు. శనివారం అమరావతిలోని క్యాంప్ కార్యాలయంలో ఈ కార్యక్రమ రూపకల్పనపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష

(మిగతా 2వ పేజీలో)



## నేడు పెద్ది ఇంటికి కేసీఆర్

పెద్ది కుటుంబ సభ్యులను పరామర్శించనున్న కేసీఆర్

ఇప్పటికే పెద్ది కుటుంబానికి 2.25 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించిన కేసీఆర్

## రాజమండ్రి ఘటన: వైద్య విద్యార్థిని ప్రియాంక ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమం



సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్న వైద్యులు

అప్నియా టెస్ట్ నిర్వహణకు ప్రయత్నించగా స్పందించని శరీరం

# భూసేకరణకు రూ.5 వేల కోట్లు సమీకరణ

ఇప్పటికే రూ.2 వేల కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

మరో రూ.3 వేల కోట్ల విడుదలకు కసరత్తు

పూర్తికి చేరువైన ప్రాజెక్టులు ఆగకూడదన్న ఉత్తమ్

భూసేకరణ, పరిహారం పనులు సమాంతరంగా పూర్తి చేయాలి

మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశం



హైదరాబాద్: రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం, పునర్నిర్మాణ పనులకు నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ అవసరాల కోసం రూ.5 వేల కోట్లను సమకూర్చేందుకు

(మిగతా 2వ పేజీలో)

# ఘనంగా జనహృదయనేత సామాజికవేత్త, డా.ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

## -ఆలయాల్లో ప్రత్యేక పూజలు- ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ- అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు

## -తన అభిమాన శీనన్న ఫోటోను చేతులపై టాటూ వేసుకున్న వీర అభిమానులు.!



యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి చెందిన (బి ఆర్ ఎస్) పార్టీ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి జిల్లా పార్టీ నాయకులు, మాజీ, తాజా ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కరిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. (ఆర్ ఎస్ కె) ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు, పలు కాలనీలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు, పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు

**ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని పలువురు ఆశీర్వదించారు.**

అతి చిన్న వయసులోనే జిల్లాలో మంచి పేరు సంపాదించుకొని సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ,ఏ ఆపద వచ్చినా వారికి సహాయం చేస్తూ అండగా నిలబడుతున్నారని, "వృద్ధులకు ఆసరాగా" చనిపోయిన కుటుంబానికి అండగా" యువతకు స్పోర్ట్స్ లో రాణించాలని కృషి" ప్రభుత్వ విద్యకు అండగా" ఆలయాల అభివృద్ధికి అండగా" మసీదుల అభివృద్ధికి కృషి చేస్తూ" కుల మతాలకతీతంగా వారి పండుగలను గౌరవిస్తూ వారికి తోడుగా నిలుస్తూ" మహనీయుల జయంతి" వర్ధంతి కార్యక్రమాలను" ఘనంగా నిర్వహిస్తూ వారి ఆశయాలను ప్రజలు తెలుసుకునే కృషి చేస్తూ" స్వగ్రామ అభివృద్ధి- దేశ అభివృద్ధి గా" అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వాటి ప్రతిఫలం" ఎన్నో అవార్డులు అందుకొని "స్వర్ణ నంది అవార్డు నుంచి" గౌరవ డాక్టరేట్ వరకు ఎన్నో అవార్డులు అందుకోవడం అభినందనీయమని పలువురు సామాజికవేత్త శ్రీనివాస్ నీ కొనియాడారు.

**అభిమానుల వీరాభిమానం- చేతులపై అభిమాన నేత శీనన్న ఫోటోతో టాటులు వేయించుకున్న అభిమానులు**

శీనన్న అంటే అందరికీ అభిమానం, స్పోర్ట్స్ లో వెళ్లేవారికి స్పోర్ట్స్ ఇట్లు అందించడం. ఉన్నత చదువులు చదివే వారికి ఉన్నతుడిగా అండగా నిలవడం. అనాధలకు అండగా ఉండడం. సహాయం కావాలని అడిగిన ప్రతి ఒక్కరికి అండగా నిలిచే వారి స్వభావం. తన



ప్రతి జన్మదినోత్సవం నాడు ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకై చేస్తూ మూడు దశాబ్దాలుగా తన సేవలకు అభిమానులు టాటోలు వేయించుకోవడంలో సందేహమే లేదు. అండగా నిలిచే నాయకుడికి ఎంతో ఆదరాభిమానాలు లభించడం సహజం

**తన జన్మదినం సందర్భంగా జరిగిన పలు కార్యక్రమాలపై డా.ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ**

నా జన్మదినం సందర్భంగా నాపై ప్రేమ అనురాగాలతో భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకులు ఏర్పాటుచేసిన నా జన్మదిన వేడుకల కార్యక్రమానికి (ఆర్ ఎస్ కె) ఫౌండేషన్ సభ్యులు పలు ఆలయాల్లో పూజలు చేసిన అభిమానులకు, ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్లు పంపిణీ చేసిన అభిమానులకు, నాకు ప్రత్యక్షంగా, సోషల్ మీడియా ద్వారా, ఫోన్లో ద్వారా నా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రింట్ మీడియా ప్రతినిధులకు, యూట్యూబ్ ఛానల్ అధినేతలకు, కురుమ యువ చైతన్య రాష్ట్ర జిల్లా నాయకులకు, యువజన సంఘాల నాయకులకు, పలు పార్టీల నాయకులకు, ప్రజాప్రతినిధులకు ప్రతి ఒక్క పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అధ్యక్షులు జనగాం పాండు,ప్రధాన కార్యదర్శి నీలం ఓం ప్రకాష్ గౌడ, భువనగిరి మండల్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జక్కా రాఘవేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి సుబ్బారు బీరు మల్లయ్య, మాజీ ఎంపీపీ కేశవ పట్నం రమేష్,మాజీ సింగల్ విండో చైర్మన్ బల్గూరి మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్ పి టీ సి సందేలా సుధాకర్, మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పండు, టౌన్ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఏ ఆంజనేయులు, సర్పంచులు ,ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు, ఆర్ ఎస్ కె టీమ్ మెంబర్లు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





## జనహృదయనేత ర్యాకల శీనన్న ఫోటోతో టాటోలతో అభిమానాన్ని చాటుకున్న- వీర అభిమానులు బిట్కూరి బిక్షపతి, గుల్లని కొండల్





యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ నివాసి (ఆర్ ఎస్ కె) ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా వారి వీరాభిమానులు బిట్కూరి బిక్షపతి, గుల్లని కొండల్ వారి చేతిపై వారి అభిమాన నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ గారి చిత్రముఖాన్ని వారి చేతిపై టాటోగా వేసుకుని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వారి వీరాభిమానాన్ని చాటుకున్నారు. వీరి అభిమానానికి పలువురు పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు, పలు కుల సంఘాల నాయకులు,వారి వీరాభిమానాన్ని ప్రశంసించారు

# బీఆర్ఎస్ సీనియర్ నేత క్యామ మల్లేశ్ ను పరామర్శించిన హరీశ్ రావు



హైదరాబాద్, మన వార్త మిర్రర్

ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్రచికిత్స చేయించుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత క్యామ మల్లేశ్ ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు , ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లేశ్ ఆరోగ్య పరిస్థితిని వారు అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజల్లోకి రావాలని హరీశ్ రావు గారు ఆకాంక్షించారు.

# ఆషాడ మాసం బోనాల సందర్భంగా గ్రీన్ ఫీల్డ్స్ ఫేస్ త్రీ లో మొక్కలు నాటిన- అంబేద్కర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటయ్య

## -ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని రక్షించాలి- రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ కమటం నాగరాజు

## -పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత- బ్రమరాంబికా ప్రాపర్టీస్ అధినేత బండారు మనుదీప్





మహేశ్వరం మన వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణలో ఆషాడ మాసం బోనాల సందర్భంగా మహేశ్వరంలోని భ్రమరాంబిక ప్రాపర్టీస్ వారి గ్రీన్ ఫీల్డ్ ఫేస్ త్రీ లో "అల్లనేరేడు "ఆపిల్ బేర్" మ్యాంగో "జామ" సపోటా" మరియు ఆర్గానిక్ వెజిటేబుల్స్ పలు రకాల మొక్కలు నాటిన అంబేద్కర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటయ్య, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ కమటం నాగరాజు, భ్రమరాంబిక ప్రాపర్టీస్ అధినేత బండారు మనుదీప్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సీనియర్ జర్నలిస్ట్ గణేష్ సాగర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడం మన అందరి బాధ్యత అని అన్నారు. చెట్లను పెంచడం, ప్లాస్టిక్ వాడకం తగ్గించడం, నీటిని వృధా చేయకుండా ఆదా చేయడం ద్వారా భావి తరాలకు స్వచ్ఛమైన గాలి నీరు అందించవచ్చు అని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని రక్షించాలని తెలిపారు



# బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ పాఠశాలలో ఘనంగా బోనాలు ఉత్సవాలు

బాలాపూర్, మన వార్త మిర్రర్

బడంగ్ పేటలోని లార్డ్స్ ఒలింపియాడ్ పాఠశాలలో బోనాల సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థులందరూ రంగురంగుల దుస్తులు ధరించి బోనం ఎత్తుకొని అమ్మవారికి ఊరేగింపుగా వెళ్లి బోనాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ విద్యాసంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ "తెలంగాణ ప్రాంతంలో అత్యంత వైభవంగా జరుపుకునే పండగ ఈ బోనాల పండుగని, అందరి పైన అమ్మవారు తమ కరుణాకటాక్షాలు కురిపించాలన్నారు" పాఠశాల వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "అత్యంత శక్తివంతమైన అమ్మవారిని బోనాల సందర్భంగా పూజించుకొని తరించడం చాలా అదృష్టం" అన్నారు. విద్యార్థులు అందరూ బోనం ఎత్తుకొని పోతురాజుల సమక్షంలో బడంగ్పేట్ లోని అమ్మవారికి బోనాలను సమర్పించి తమ కోరికలను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా బోనాల మహోత్సవ వేడుక

## -తలపై బోనమెత్తి తొలకరి జల్లుల నడుమ ఉత్సాహంగా పాల్గొన్న - విద్యార్థులు, ఉపాధ్యాయులు

## -బోనాల మహోత్సవములో ముఖ్య అతిథిగా హాజరైన - కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

రామంతపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణలో ఆషాడమాసం బోనాల మహోత్సవాన్ని రామంతపూర్ స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాల లో విద్యార్థులు, అధ్యాపకులు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థినిలు పసుపు, కుంకుమ, వేప ఆకులతో అలంకరించిన "బోనం కుండలు" తలపై మోస్తూ ఆలయానికి వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించుకున్నారు. కళాశాల నుంచి ఆలయానికి డప్పు వాయిద్యాలతో శివసత్తుల పూనకాలుతో పోతరాజుల విన్యాసాలతో రామంతపూర్ వీధులు మారుమోగేలా ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి నైవేద్యంగా బోనాలు సమర్పించుకున్నారు.






**స్ఫూర్తి మహిళ కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ**

తెలంగాణ సంస్కృతికి, ఆత్మగౌరవానికి ప్రతికగా నిలిచే బోనాల పండుగ గొప్పతనాన్ని తెలియపరచుకోవాలని అన్నారు. బోనాలు కేవలం ఒక పూజా కార్యక్రమం కాదు ఇది తెలంగాణ జానపద సంస్కృతి, సాంప్రదాయాల "సంజీవ రూపం" అని అన్నారు. ఆషాడ మాసంలో భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పిస్తే రాష్ట్ర ప్రజల సుభిక్షానికి, ఆయురారోగ్యాలకు ప్రతీకాని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత మన సంస్కృతిని ప్రపంచానికి చాటేలా బోనాల పండుగను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ రాష్ట్ర పండుగగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు



# తెలంగాణ సంస్కృతికి 'ప్రగతి' బోనాల జాతర వేదిక






వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 8

తెలంగాణ పల్లె సంస్కృతి పరిమళించింది.. జానపద కళారూపాలు కనువిందు చేశాయి.. బోనాల సందడితో రాయికల్ పురవీధులు మార్మోగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, భక్తిభావాలను విద్యార్థులకు పరిచయం చేస్తూ రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో 'ప్రగతి బోనాల జాతర'ను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సంప్రదాయ వేషధారణలు, జోగిని--పోతురాజుల విన్యాసాలు, నృత్యాలు, కోలాటాలు, నవదుర్గల వేషధారణలతో సాగిన శోభాయాత్ర పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ప్రగతి ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభమైన శోభాయాత్ర శివాజీ బొమ్మ,పాత బస్టాండ్, మార్కెట్ వీధుల మీదుగా పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో పాల్గొనగా.. జోగిని, పోతురాజుల విన్యాసాలు, కోలాటం, యోగ్‌చాప్, నవదుర్గల వేషధారణలు శోభాయాత్రకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. శోభాయాత్రలో ప్రత్యేకంగా రూపొందించిన బోనాల శకటం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తిభావాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల నృత్యాలు, జానపద కళారూపాల ప్రదర్శనలతో పురవీధుల్లో పండుగ వాతావరణం నెలకొంది. శోభాయాత్ర పోచమ్మ దేవాలయానికి చేరుకున్న అనంతరం పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులు అమ్మవారికి బోనాలు, ఓడి బియ్యం సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. విద్యార్థులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగతి ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ బాలె శేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు కేవలం పుస్తక విజ్ఞానం అందించడం మాత్రమే కాకుండా, మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, జానపద కళారూపాల గొప్పతనాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మన పండుగలు మన సంస్కృతికి ప్రతిరూపాలని, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులు తెలుసుకుని, భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతోనే 'ప్రగతి బోనాల జాతర' నిర్వహించినట్లు తెలిపారు.బోనాల జాతర సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీశాయి. జోగిని, పోతురాజుల విన్యాసాలు, నవదుర్గల వేషధారణ, కోలాటం, నృత్యాలు, యోగ్‌చాప్ ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. విద్యార్థుల ఉత్సాహం, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ప్రగతి బోనాల జాతర విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్ , కరస్పాండెంట్ జయశ్రీ, ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ గ్రామ శ్రీ రేణుక

### ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవానికి 75 వేలు విరాళం అందజేసిన బీఆర్ఎస్ నాయకుడు గొరిగే ప్రదీప్ కుమార్



ఎల్బీనగర్,8 ఆగస్టు:హయత్‌నగర్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలోఅమ్మవారి కళ్యాణ మహోత్సవం వేడుకలను ఘనంగా జరుపనున్నారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి 75,000/- (డెబ్బై ఐదు వేల రూపాయలు) విరాళంగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గోరిగ ప్రదీప్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో నిర్వహించే అమ్మవారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి తన వంతు సహకారం అందించడం తనకెంతో ఆనందంగా ఉందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ప్రదీప్ కుమార్ అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గోరంటీ సుధా కిషోర్, కంది పవన్ నేత, గుడాల శ్రీకాంత్ ముదిరాజ్, దొడ్డమోని యాదవ్, పండాల మణికంఠ, చింటూ, నందు ప్రజపతి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వశాంతి పాఠశాలలో ఘనంగా "వరల్డ్ అబాకస్ డే"



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 8

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో "వరల్డ్ అబాకస్ డే" ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థినీ, విద్యార్థులు అందరూ అబాకాస్ డే సందర్భంగా అబాకస్ కు సంబంధించిన మ్యాథ్స్ ఆక్టివిటీస్ చేస్తూ ఎంతో ఆస్వాదించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ గంగాధర్ మాట్లాడుతూ అబాకస్ అనేది అంకగణిత లెక్కలు చేయడానికి ఉపయోగించే పురాతన గణన సాధనం (దీనిని తెలుగులో 'పూసలపాటీ' అంటారు). ఇది ఒక చట్రంపై తీగలు మరియు పూసలను కలిగి ఉంటుంది. పిల్లల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, గణిత నైపుణ్యాలను పెంచడానికి ఇది సహాయపడుతుంది. ప్రపంచంలోని మొట్టమొదటి కాలిక్యులేటర్లలో ఒకటిగా పరిగణించబడుతుంది. చట్రంపై పూసలను కదిలించడం ద్వారా కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగాహారాలు సులభంగా చేయవచ్చు. ఇది పిల్లల మెదడు పనితీరును వేగవంతం చేసి, మౌఖిక లెక్కలు (మెంటల్ మాథ్స్) చేసే సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్, ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, రజిత, సంజన, ఇందుజ, మంజుల, స్రవంతి, కవిత, సాయి హర్ష, దీపిక, శివాని, సౌజన్య, కళ్యాణి, మాలతి, అహల్య, గాయత్రి, గీత రాణి, ప్రవళిక, కావ్య, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ హృదయ కలశంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి



వార్త మిర్రర్, మందమర్రి ఆగస్టు 8: శ్రీ సీతా రామచంద్ర స్వామికి 1000 కళాశాలతో జరగనున్న అభిషేకంలో పట్టణం లోని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని వెంకటేశ్వర ఆలయం ప్రధాన అర్చకులు అనంత చార్యులు కోరారు. శనివారం పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి 70వ తిరునక్షత్రం ఉత్సవాల సందర్భంగా మహిళలు కోలాటాలు, భజనలతో కలశ యాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత యాంత్రిక సమాజంలో మానవీయ విలువలు, ప్రేమ ఆప్యాయతలను పెంపొందించాలన్నారు. సఖ్యత, గౌరవం, స్నేహశీ, కుటుంబాలలో, సమాజంలో పెంపొందించాలని కోరారు. వీటన్నింటికీ ఆదర్శంగా ఉండే శ్రీరామచంద్రస్వామిని మన హృదయంలో నింపుకుంటూ స్వామి వారి హృదయంలో మనమందరం చేరి ఉండాలని ఆశిస్తూ పట్టణ వ్యాప్తంగా శ్రీరామ హృదయ కలశం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు పాల్గొని భక్తి భావాన్ని చాటాలని కోరారు. అనంతరం ఆలయంలో కలశ పూజ నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ చార్యులు, శ్రీకరా చార్యులు, కృష్ణ కాంత చార్యులు, భాస్కర చార్యులు, సాయి ప్రసాద్ చారి, హరిప్రసాద్ చారి, నిర్వాహకులు ఆకుదారి లక్ష్మీనారాయణ, రామటేంకి దుర్గరాజు, పైడిమల్ల అరుణ్ కుమార్, చెలిమేటి చంద్రమౌళి, రాజన్న, సది, కుమార్, భక్తులు పాల్గొన్నారు.

# ఆషాడ మాసం నవమి సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు.

### అమ్మ వారికి ముడుపు సమర్పణ



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 8జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి ధనలక్ష్మి సహిత దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 07.08.2026, ఆషాడ మాసం శుక్రవారం నవమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, అమ్మ వారి ప్రసాదం తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, మహిళా సభ్యులు వడ్ల గట్ట స్వాతి, హర్షిణి, వనజ, ప్రియాంక కవిత, సంగీత, వినాత్రి, జ్యోతి, శ్వేత, గంగమ్మ,అర్చకులు, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.




## భూపతిపూర్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత.

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 8జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 1998-99 2012-13 బ్యాచ్ ల పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు ఏదైనా చెయ్యాలనే సంకల్పంతో (30,000/-) ముప్పై వేల రూపాయలతో పాఠశాల ప్రధాన గేట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని తమ చిన్ననాటి స్మృతులను గుర్తుచేసుకుని తమ ఉన్నతికి తోడ్పడిన పాఠశాలను మరువకుండా పాఠశాల అభివృద్ధిలో తాము భాగమవడం చాలా ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. అలాగే ప్రతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.. ఈ పూర్వ విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు రమణి, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, సంజీవ్, వేణు, సురేష్, రాజగోపాల్, వంశీ, పాఠశాల యాజమాన్య కమిటీ, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.



## సీనియర్ పాత్రికేయులు ను పరామర్శించిన డా.భోగ శ్రావణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 8రాయికల్ పట్టణం లో సీనియర్ పాత్రికేయులు చింతకుంట సాయికుమార్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడగా వారిని శనివారం రోజు వారి స్వగృహంలో కలిసి పరామర్శించిన బిజెపి జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా.బోగ శ్రావణి, వారి వెంట నాయకులు రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు అన్నవేని వేణు, కౌన్సిలర్లు పుర్రె శ్రీధర్, కునారపు భూమేష్, వేముల రాము, శ్రీకాంత్ రెడ్డి, సింగని సతీష్,రాజేశం,నర్సయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



## కల్వకుర్తి బీజేవైఎంకు కొత్త సారథులు

కల్వకుర్తి, ఆగస్టు 8, వార్త మిర్రర్ ప్రతినిధి:

కల్వకుర్తి మండల బీజేవైఎం నూతన కమిటీని మండల అధ్యక్షుడు నాప శివసేన ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నరేష్ చారి హాజరయ్యారు.మండల ప్రధాన కార్యదర్శిలు గా శివ శంకర్ (చింటూ), అరవింద్ గౌడ్లను, ఉపాధ్యక్షులుగా మట్ట సురేష్ గౌడ్, రాజేష్, రమేష్ ను ఎన్నుకున్నారు. సెక్రటరీలుగా కొప్పుల శివ, ఆంజనేయులు, సాయి గౌడ్, జగదీష్ ను, అధికార ప్రతినిధిగా శరత్ ను ఎంపిక చేశారు.కార్యవర్గ సభ్యులుగా యోగి, దేవేందర్, సాయి, శివ, అశోక్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నాయకులు అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, యువతను బీజేపీ వైపు ఆకర్షించేందుకు నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు.



## రామాజిపేట ఉన్నత పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 8

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామాజీపేట ఉన్నత పాఠశాలలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతీకగా నిలిచే బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలను అలంకరించి అమ్మవారికి సమర్పించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు విద్యార్థులు తెలంగాణ జానపద పాటలు నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. పాఠశాల ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది విద్యార్థులు బోనాల పండుగ యొక్క చారిత్రక సంస్కృతిక ప్రాధాన్యతను తెలియజేస్తూ మన సంప్రదాయాలను కాపాడుకోవాల్సిందిగా బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రమేష్, గ్రామ సర్పంచు బెజ్జంకి మోహన్, ఏఎంసీ చైర్మన్ ఇద్దం లక్ష్మి, ఉపసర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విజయ్, కిరణ్, రమ, జ్యోతి, యశోద, వర్మ, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా కల్వకుర్తి వాసి



కల్వకుర్తి, ఆగస్టు 8 వార్త మిర్రర్ ప్రతినిధి:- బీజేపీ అధిష్ఠానం గుర్తించి కల్వకుర్తికి చెందిన గుండోజు గంగాధర్‌ను తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా నియమించింది. ఈ సందర్భంగా గుండోజు గంగాధర్ హర్షం వ్యక్తం చేశారు.తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ, ఓబీసీల సంక్షేమం కోసం కృషి చేయడంతో పాటు బీజేపీ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.తనకు ఈ బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్‌రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జీ. ఆనంద్ గౌడ్, జాతీయ మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారితో పాటు తెలంగాణ ప్రజానీకానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# గోపాలపూరంకు చెందిన కానిస్టేబుల్ అదృశ్యం...



మాదాపూర్ వార్త మిర్రర్ :

అనుమానాస్పదస్థితిలో గోపాలపూరంకు చెందిన కానిస్టేబుల్ అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన శనివారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.... ఇజ్జత్ నగర్ లోని ఖానామెట్లో నివాసం ఉంటున్న లోకేష్రెడ్డి (28) గోపాలపూరం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్నాడు. ఏప్రిల్ 10వ తేదీన కుటుంబ సభ్యులకు డ్యూటీకి వెళ్ళి వస్తానని చెప్పి ఎంతసేపటికి తిరిగి రాలేదు. డ్యూటీ సమయం అయిపోయాక కూడా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఫోన్ చేయడంతో ఫోన్ స్విచ్చాఫ్ అని వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు అందోళనతో మాదాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. లోకేష్రెడ్డి ఆచూకి తెలిసిన యెడల మాదాపూర్ పోలీస్ స్టేషన్ 8712663109, 8712668100, 8712567299 గల నెంబర్లను సంప్రదించగలరు

# గీతన్నల చైతన్య యాత్రకు ఘన స్వాగతం పలికిన..గ్రామ సర్పంచ్ గిర్కాటి నిరంజన్ గౌడ్





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 08 గీత కార్మికుల సమస్యలు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ నిర్వహిస్తున్న గీతన్నల చైతన్య యాత్ర చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గిర్కాటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. తరంతరం దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ గిర్కాటి నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.20 కోట్ల ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుని కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం, భార్యకు పెన్షన్ ఇవ్వాలని, 50 ఏళ్లు దాటిన వారికి నెలకు రూ.4,000 పెన్షన్ అందించాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తాటి, ఈత వనాల పెంపకానికి 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని,నీరా సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గీత కార్మికుల ఆర్థిక సహకార సంస్థ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్,గౌడ సంఘం నాయకులు, మల్కాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు కలగోని శ్రీధర్ గౌడ్, గౌడ సంఘం ఉపాధ్యక్షులు, వార్డు సభ్యులు పొట్లపల్లి శివశంకర్ గౌడ్, కల్లు గీత కార్మికుల సంఘం అధ్యక్షులు బుర్ర స్వామి గౌడ్, ఉపాధ్యక్షులు కిషన్, వార్డు సభ్యులు సుంకరి విజయ్‌కుమార్ గౌడ్తో పాటు గౌడ సంఘం సభ్యులు, గీత కార్మికులు పాల్గొన్నారు.గీత కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# మొక్కలతోనే మానవాళి మనుగడ మున్సిపల్ కమిషనర్ రాయలింగు

వార్త మిర్రర్ మందమర్రి ఆగస్టు 8: మొక్కలతోనే మానవాళి మొనగాడా ఆధారపడి ఉందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాయలింగు కోరారు. పట్టణంలోని యాపల్ ప్రాంతంలో శనివారం సదా సేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన హరితహారం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటి మాట్లాడారు. వాతావరణం కాలుష్యం కాకుండా ఉండేందుకు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు అనంతరం సదాశివ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సంగి సంతోష్ మాట్లాడుతూ ముక్కలతోనే పర్యావరణం కాలుష్యం బారిన పడకుండా కాపాడుతుందని అంతేకాకుండా వర్షాలు సమృద్ధిగా కురిసి భూగర్భ జలాలు పెంపొందుతాయని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు తొగరి నరేష్ పాల్గొన్నారు.

# మల్కంబ్‌ను శిక్షణ శిబిరం ప్రారంభించిన సీఐ మన్మథ కుమార్









వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 08ప్రాచీన భారతీయ క్రీడ మల్కంబ్‌ను రాష్ట్రవ్యాప్తంగా వ్యాపింపజేయడమే లక్ష్యంగా తెలంగాణ మల్కంబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ శిబిరం ప్రారంభమైంది. చౌటుప్పల్ మండల కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థల ఆవరణలో శిక్షకులకు 'లెవెల్-1' ప్రాథమిక నియమ నిబంధనలపై శిక్షణా కార్యక్రమాన్ని చౌటుప్పల్ సీఐ మన్మథ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవలం పోలీస్ ట్రైనింగ్‌లోనే ఇలాంటి కఠినమైన శిక్షణ ఉంటుందనుకున్నామని, కానీ ఇక్కడ శిక్షకుల ప్రదర్శన చూశాక ఆశ్చర్యం కలిగిందన్నారు. అసోసియేషన్ ఆకాంక్ష నెరవేరి, ఇక్కడ శిక్షణ పొందిన మాస్టర్ ట్రెయినర్లు తీర్చిదిద్దే విద్యార్థులు భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శిక్షకులు చేసిన సాహస విన్యాసాలు అలరించాయి.?ఈ కార్యక్రమంలో ఎమ్ఎమ్ఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సంజయ్ సాహు, ట్రినిటీ చైర్మన్ కేవీబీ కృష్ణారావు, తెలంగాణ మల్కంబ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఉజ్జని మంజుల, జనరల్ సెక్రటరీ ముదావత్ గోపాల్, ట్రెజరర్ పోలే అంజయ్య, వివిధ జిల్లాల నుంచి వచ్చిన 42 మంది శిక్షకులు పాల్గొన్నారు.

# అధికారులారా.. న్యాయం చేయండి మహాప్రభో!!!!!

### చెరుకుపల్లి అంగన్‌వాడీ పోస్టుపై స్థానికుల ఆందోళన

### స్థానికతపై అనుమానాలు.. ఫీల్డ్ స్థాయి విచారణ జరపాలని గ్రామస్తుల డిమాండ్




డిండి(గుండ్లపల్లి) ఆగష్టు 09 వార్త మిర్రర్:

గ్రామస్థాయిలో స్థానికులకు దక్కాల్సిన ఉద్యోగ అవకాశాలు ఇతర గ్రామాలకు చెందిన వారు తాత్కాలిక నివాస ధ్రువపత్రాలు పొందడం ద్వారా పొందుతున్నారనే ఆరోపణలు నల్గొండ జిల్లా డిండి మండలం చెరుకుపల్లి గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తాజాగా వెలువడిన అంగన్‌వాడీ నోటిఫికేషన్‌లోని పోస్టు విషయంలోనూ స్థానికతపై పూర్తిస్థాయి విచారణ జరిపి, అర్హులైన అసలైన చెరుకుపల్లి వాస్తవ్యులకే అవకాశం కల్పించాలని గ్రామస్తులు, యువత డిమాండ్ చేస్తున్నారు.

### గతంలోనూ స్థానికులు అవకాశాలు కోల్పోయారని ఆరోపణ

గ్రామస్తుల కథనం ప్రకారం.. గతంలో చెరుకుపల్లి గ్రామ పరిధిలోని గ్రామస్థాయి ఉద్యోగాలకు సంబంధించి ఇతర ప్రాంతాలకు చెందిన కొందరు వ్యక్తులు తాత్కాలికంగా గ్రామంలో నివసిస్తున్నట్లు చూపించే పత్రాలను సమర్పించి ఉద్యోగాలు పొందారని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం వారు తమ సొంత గ్రామాల్లోనే నివసిస్తున్నప్పటికీ, చెరుకుపల్లి గ్రామస్తులు మాత్రం ఆ ఉద్యోగ అవకాశాలను కోల్పోయారని వాపోతున్నారు.

### తాత్కాలిక నివాసం.. శాశ్వత స్థానికత ఎలా?

తాజా అంగన్‌వాడీ పోస్టు విషయంలోనూ ఇదే పరిస్థితి పునరావృతం కాకూడదని గ్రామస్తులు కోరుతున్నారు. కొంతకాలం క్రితం కుటుంబ పరిస్థితుల కారణంగా చెరుకుపల్లిలో అద్దెకు వచ్చి నివసిస్తున్నంత మాత్రాన స్థానికత ఎలా వస్తుందని వారు ప్రశ్నిస్తున్నారు."ఒకటి రెండు సంవత్సరాలు అద్దెకు ఉండటం ద్వారా అసలైన గ్రామ వాస్తవ్యులుగా ఎలా పరిగణిస్తారు? గ్రామంలో తరతరాలుగా నివసిస్తున్న స్థానిక యువతకు ఉద్యోగ అవకాశం లేకుండా పోతే వారి పరిస్థితి ఏమిటి?" అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

### స్థానిక ధ్రువపత్రాలపై విచారణ చేయాలి:::::::

అభ్యర్థులు సమర్పించినట్లు చెబుతున్న స్థానిక నివాస ధ్రువపత్రాల్లో పేర్కొన్న చిరునామాలపై గ్రామపంచాయతీ రికార్డులు, ఇంటి నంబర్లు, పన్ను రికార్డులు, ఓటరు జాబితా, విద్యుత్/నీటి కనెక్షన్ వివరాలు తదితర అధికారిక రికార్డులను పరిశీలించి వాస్తవ నివాస పరిస్థితిని నిర్ధారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.అభ్యర్థులు పేర్కొన్న ఇంటి నంబర్లలో నిజంగా వారు నివసించారా? ఎంతకాలంగా నివసిస్తున్నారు? ఆ ఇంటికి సంబంధించిన గ్రామపంచాయతీ రికార్డుల్లో వారి పేరు లేదా కుటుంబ వివరాలు ఉన్నాయా? వారు సమర్పించిన స్థానికత ధ్రువపత్రాలు ఏ ఆధారాలతో జారీ అయ్యాయి? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

### "రిపోర్టర్ అనే హోదా ఉంటే నిబంధనలు మారుతాయా?"

స్థానికుల ఆరోపణల ప్రకారం, కొందరు తమకు ఉన్న పరిచయాలు లేదా హోదాలను ఉపయోగించి అధికారులను ప్రభావితం చేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎవరైనా మీడియా ప్రతినిధి అయినా, మరే ఇతర హోదాలో ఉన్నా నిబంధనలకు అతీతంగా స్థానికతను పొందే అవకాశం ఉండకూడదని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు.అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు అధికారికంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

### ఫీల్డ్‌లోకి వచ్చి.. వాస్తవాలు తేల్చాలి:::::

అంగన్‌వాడీ పోస్టు భర్తీ ప్రక్రియలో

ఎలాంటి అనుమానాలకు తావులేకుండా అధికారులు స్వయంగా చెరుకుపల్లి గ్రామానికి వచ్చి ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.అభ్యర్థులు పేర్కొన్న చిరునామాల్లో వాస్తవంగా నివసిస్తున్నారా? స్థానికతకు సంబంధించిన పత్రాలు నిబంధనల ప్రకారం జారీ అయ్యాయా? అర్హత, స్థానికత ప్రమాణాలను ఎవరు ఎలా నిర్ధారించారు? అనే అంశాలను పరిశీలించి, అర్హత ఉన్న అభ్యర్థికే పోస్టు కేటాయించాలని కోరుతున్నారు."స్థానికుల హక్కులను కాపాడాలి.. అర్హత ఉన్న అసలైన చెరుకుపల్లి వాస్తవ్యులకు న్యాయం చేయాలి. అంగన్‌వాడీ పోస్టు విషయంలో ఎలాంటి ఒత్తిళ్లకు, సిఫార్సులకు తావులేకుండా పారదర్శకంగా విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలి" అని చెరుకుపల్లి గ్రామస్తులు, యువత అధికారులు వెంటనే ఫీల్డ్ విచారణ చేపట్టి నిజానిజాలు నిగ్గు తేల్చాలి.

# కుంభం రాములమ్మ మృతి చెందడం బాధాకరం- ఉప్పల లింగస్వామి

### రాములమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన - పలువురు నేతలు



యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం కి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు కుంభం మల్లారెడ్డి భార్య కుంభం రాములమ్మ గురువారం మృతి చెందింది. ఈరోజు ఎల్బీనగర్ లో వారి నివాసమున వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి, పలు పార్టీల నాయకులు కుటుంబం కోటేశ్వర్ రెడ్డి (కోటిరెడ్డి) మిత్రులుఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొండ గిరి గౌడ్, శ్రీధర్ గౌడ్, ఢిల్లీ వెంకట్, బలరాం నేత, శ్రీధర్, కల్లెట్ల నర్సింగ్ సాగర్, కుంభం వారి బంధుమిత్రులు పాల్గొన్నారు

# కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

### నిఖిల్ రెడ్డి సౌజన్యంతో వృద్ధాశ్రమంలో అన్నదానం- రాధిక రెడ్డి జన్మదిన సందర్భం అనాధ పాఠశాలలో అల్పాహారం

### అనాధల, అభాగ్యుల, నిరుపేదల సేవకై మాతో చేతులు కలపండి- డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్



మన వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించారు. మహబూబ్ నగర్ నివాసి శ్రీమతి దీపికా రెడ్డి గారి జన్మదినం సందర్భంగా వారి సహకారంతో అనాధ పాఠశాల విద్యార్థులకు ఉదయం అల్పహార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మధ్యాహ్నం నిఖిల్ రెడ్డి గారి సౌజన్యంతో వృద్ధాశ్రమంలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది వృద్ధులు భోజనం స్వీకరించారు. ఈ సేవా కార్యక్రమానికి కృషిచేసిన నిఖిల్ రెడ్డి కి మరియు రాధిక రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు సేవా సమితి సభ్యులు నిజంగా నిరుపేదల, అభాగ్యుల ఆకలి తీర్చడంలో ఎంతోమంది ముందుకు రావాలని తెలిపారు. సేవకు ముందుకు వచ్చేవారు మమ్మల్ని సంప్రదించాలని 810 6876999 ఈ నెంబర్ సంప్రదించాలని అగర్వాల్ తెలిపారు